
# పదచదరంగం

కూర్పు : సుశీ

***సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15, 2016.***



## ఆధారములు

**అడ్డం:** 1. రాముని కుమారులలో ఒకరు. (3)

4. చలన చిత్రములలో (సినిమాలలో) పాటలప్పుడు, ఫైటులప్పుడు సాధారణముగా ఇది అడుగకుండానే పడుతుంది. దర్శకుని మహిమ! (4)

7. భారతయుద్ధములో నారాయణుడు ఇతనికి అండ. అయినా అతడు తడబడి అస్తవ్యస్తమయ్యాడు. (3)

8. వస్తువుల కొనుగోలు చేసేటప్పుడు, ఇవి పెరిగాయని గోల చేస్తున్నారు జనులు. ఏవంటే అక్షరాలు తడబడ్డాయి. (3)

9. చంద్రుని చూచి విచ్చుకొనేవి. మొదటి రెండు అక్షరాలు తారుమారయ్యాయి. (4)

11. 'విరామము', 'ఆరామము', 'దాక్షారామము'లలో ఉన్నది ఏది? (3)

13. చెట్టు చుట్టూ నీరు నిలువుండే చోటు. తోక అనే అర్థంతో ముగుస్తుంది. వెనుకనుండి ముందుకు. (5)

16. ఋతువులు ఎన్ని? రుచులు ఎన్ని? ప్రశ్నలు ఎన్నైనా సమాధానము ఒకటే! (2)

17. ఆవులింతలు వస్తున్నాయంటే, --? కుడి ఎడమైంది. (2)

18. శివుడంటే ఈ పాణి. (3)

21. ఈరోజుల్లో విద్యార్థికి ఇది వస్తోందంటే రాత్రి పగలు కూడా పుస్తకం ముందే! (3)

23. రాతిని చెక్కి సృష్టించేది. కవితలల్లేవారు కూడా దీనికోసం వెదకుతారు! చివరి అక్షరం మొదటికి. (3)

24. ఓ వినాయకుని క్షేత్రం. మొదటి రెండు అక్షరములు పూర్వకాలంలో వాడిన నాణెం. తరువాత రెండు అక్షరములు పంచదారతో తయారయ్యే ద్రావకం! (4)

26. శివుని విల్లులో మొదటి అక్షరం మాయం!(3)

27. ఎటు చదివినా ఒకటైన – రక్షణ కొఱకు కోట చుట్టూ ఏర్పరచే నిర్మాణం! చివరి అక్షరం మొదటికి. (3)

**నిలువు:** 1. జుట్టు. (3)

2. కుక్క. (4)

3. క్రొత్తగా మాటలు నేరుస్తున్న పిల్లవానికి, భీముని అజ్ఞాతవాస నామము చెబితే, వాడుచ్చరించే విధము. అయితే చివరి రెండు అక్షరములు మొదటికి వెళ్లాయి. (4)

4. ఏడు రోజులు! చివరి అక్షరం గల్లంతు! (2)

5. సేవ, పరిచర్య. ఓ తెలుగు సినిమా! మధ్య రెండు అక్షరములు – ప్రేమకి ప్రతిరూపముగా 'ఈమెను', కృష్ణుని చెబుతారు. క్రింద నుంచి పైకి. (4)

6. ఖర్చులకు వ్యతిరేకం. అస్తవ్యస్తంగా. (3)

10. పోపుల పెట్టెలోని ఒక ద్రవ్యం. క్రింది నుంచి పైకి. (3)

12. కల్ల కాదు. తలక్రిందులుగా! (3)

14. ఆంగ్లములో రాగి, చివర 'ల' చేరి, తలక్రిందులైతే! (4)

15. 'కపిలమునా' లో మధ్య అక్షరం మాయం. శివుని ధనుస్సు అస్తవ్యస్తంగా! (4)

17. రచనలలో ఇదొక పాకం! (4)

19. ముక్కు, 'శ' బదులు 'స' వ్రాస్తే! (3)

20. బ్రహ్మ కొక దినము. (3)

22. 'సారీ', 'కాణీ', 'శోకం' లలో చివరి అక్షరాలు. (3)

25. ఒక దుంప. ఒక పద్య విశేషం కూడా! (2)